విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 14, అక్టోబర్ 2023

రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు అరెస్టు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం: టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ రాజకీయ దురుద్దేశంతో జరిగినదేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన కళ్యాణదుర్గంలో మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి సాక్షాదారాలు లేకుండా కేసు నమోదు చేసి, రాత్రికి రాత్రి నంద్యాల నుంచి అరెస్టు చేసి చంద్రబాబును తీసుకెళ్లడం అమానుషమన్నారు. నెల రోజులు దాటినా సాక్షాదారాలు చూపకుండా కోర్టుల ముందు అబాసుపాలవుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు సిగ్గు లేకుండా పోయిందన్నారు. బీజేపీ, వైసీపీ కలిసి ఆడిన డ్రామానే చంద్ర బాబు అరెస్ట్ అన్నారు. మేము కాదంటే మేము కాదం టూ అమిత్ షా, జగన్ ఇద్దరు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పక్కా ప్లాన్ ప్రకారమే మోడీ, అమిత్ షా, జగన్ మాట్లాడుకుని చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించారన్నారు. తెలుగు ప్రజల్లో వ్యతిరేకత మొదలవడంతో ఇరు పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నా యన్నారు. 20 రోజులపాటు లోకేష్ ఢిల్లీలో ఉంటే ఇంటర్వ్యూ ఇవ్వకుండా తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి కిషన్ రెడ్డి ద్వారా లోకేష్‌ని రప్పించుకుని సానుభూతి ప్రకటించడం వెనక మర్మమేమిటని నిలదీశారు. చంద్రబాబు తప్పు చేసి ఉంటే నోటీస్ ఇవ్వకుండా ఎందుకు అరెస్టు చేసినట్లు అని నిలదీశారు. చంద్రబాబు ఎక్కడి కైనా పారి పోతాడా అని ఓ ఎంపీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో చంద్రబాబు అరెస్టు పట్ల తీవ్ర అసంతృప్తి బయటపడిన తర్వాత బిజెపి, వై.సి.పి మాట మార్చుతున్నారని వీరిద్దరికి పోగాలం దాపనించిందని రామకృష్ణ అన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, తాలూకా కార్యదర్శి గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా మేరా మిట్టి మేరా దేశ్

విశాలాంధ్ర-యాడికి: యాడికిలో ఘనంగా మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని శుక్రవారం మండల బిజెపి నాయకులు, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ పిలుపుమేరకు యాడికి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పొట్టే గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గంగాధర్ మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో పలు గ్రామాలలో సేకరించిన బియ్యం, మట్టి కలశాలను ఎంపీడీవో లక్ష్మి నారాయణకి అందజేశామని తెలిపారు, దేశంలో అనేక మతాలు, అనేక భాషలు మరెన్నో ప్రాంతాల ప్రజలు అందరూ భాగస్వాములు కావడం సంతోషం అన్నారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా 'బ్రో- ది అవతార్

విశాలాంధ్ర -అనంతపురం: మెగా హీరో సాయిధరమ్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా, పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా 'బ్రో–ది అవతార్'ను జీ తెలుగులో అక్టోబర్ 15వ తేది సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులను మరో సర్ ప్రైజ్ ప్లాన్ చేసిందన్నారు. జీ తెలుగు హైదరాబాద్‌లోని నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10, మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్ కల్యాణ్ భారీ కటౌట్ను ఆవిష్కరించిందని తెలిపారు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్‌లతో పాటు ప్రియా ప్రకాశ్ వారియర్, కేతికశర్మ, బ్రహ్మానందం, రాజా చెంబోల్, రోహిణి మొల్లెటి, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించారన్నారు. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా రానున్న బ్రో సినిమాను అందరూ వీక్షించాలని కోరారు.

చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం: స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి తప్పు చేయకపోయినా మాజీ సీఎం చంద్రబాబును జైలుకు పంపించాలని తక్షణమే విడుదల చేయాలని టిడిపి అర్బన్ శ్రేణులు డిమాండ్ చేశారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం నగరంలోని జిల్లా పరిషత్తు ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట భారీ ఎత్తున టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.

పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని సజ్జలదిన్నె, ఆవుల తిప్పాయిపల్లి గ్రామాలలో శుక్రవారం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాముడుయాదవ్, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి రైతులతో కలిసి చీనీ, దానిమ్మ పండ్ల తోటలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉద్యాన పండ్ల తోటలైన చీని, దానిమ్మ, నిమ్మ, జామ, సపోటా, మామిడి అల్లనేరడి,రేగు, అరటి, కాయగూరల పంటలు సాగులో ఉన్నాయి. కానీ ఉద్యాన పంట, కాయగూరల పంట రైతులు ప్రతి సంవత్సరం ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకొని లక్ష రూపాయల పెట్టుబడులు పెడుతు న్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక, ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదు. కావున ఖరీప్ లో నష్టపోయిన రైతులను, ఉద్యాన రైతు లను అధుకోవాలని ఈనెల 16న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరికచేయడమైనది. ఈ కార్య క్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు నాగేంద్ర, శ్రీరాములు రైతులు బాలరాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.

రాయలచెరువులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-యాడికి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని రాయలచెరువు సర్పంచ్ తలారి అరుణ అన్నారు. రాయలచెరువు గ్రామంలో శుక్రవారం పంచాయతీ అధికారి అరుణ్ కుమార్, మండల అధికారులు ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తలారి అరుణ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా యాడికి మండల వైసీపీ నాయకుడు బాల రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటరామిరెడ్డి, రాయల చెరువు వైసీపీ సమన్వయకర్త తలారి నాగేష్ పాల్గొన్నారు.

నైతిక విలువలతోనే.. విజయం

విశాలాంధ్ర -జెఎన్‌టియుఏ: నైతిక విలువలతో విజయ శిఖరాలను అధిరోహించవచ్చని తాడపత్రి డిఎస్పి సి.ఏం. గంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం సివిఆర్ టి.ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొసెస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ క్రమ శిక్షణ, స్నేహపూర్వక వాతావరణం, పుస్తకాలపై అన్వేషణతో సరి కొత్త లక్ష్యాలను సాధించి సమాజ అభ్యున్నతకు తోడ్పాటును ఇవ్వాలన్నారు. అనంతరం చైర్మన్ బి.వి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఆకాంక్షలను నెరవేర్చేందుకు.. నిరంతర సాధనతో ఉజ్వల భవితను రూపకల్పన చేసుకునే అద్భుత అవకాశం విద్యార్థి దశలో మాత్రమే అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇ.ఇందూదర్‌రెడ్డి, అధ్యాపక బృందం, గౌస్ మొహిదీన్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం గోట్కూరు గ్రామానికి చెందిన బోయ కరుణాకర్ గత సంవత్సరం తోటవద్ద దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణిం చారు. వీరి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవడానికి ఎమ్మెల్సీ వై. శివరామ రెడ్డి విద్యుత్ శాఖాధికారులతో మాట్లాడి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడంతో పాటు భాదిత కుటుంబములో మృతుని సోదరుడు బోయ కేశవ కు కాంట్రాక్టు బేసిస్ ద్వారా ఉద్యోగము ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది. తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి యెనలేని కృషి చేసిన ఎంఎల్‌సీ వై.శివరామ రెడ్డికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సెంట్రల్ యూనివర్శిటీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ఏపీ సెంట్రల్ యూనివర్శిటీలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో బుక్కరాయసముద్రం మండలం జంతలూరు గ్రామంవద్ద ఏర్పాటు చేస్తున్న ఏపీ సెంట్రల్ యూనివర్శిటీ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లాలో సెంట్రల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనివర్సిటీలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సత్వరం పరిష్కరించాలన్నారు. వచ్చే సోమవారం నుంచి ప్రహరీ గోడ పనులు మొదలుపెట్టాలన్నారు. ఇప్పటికే ప్రహరీ గోడ పనులు 50 శాతం వరకు పూర్తయి ఆగిపోగా, మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టి త్వరగా చేపట్టాలన్నారు. యూనివర్సిటీకి విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 33 కెవి సబ్‌స్టేషన్ కోసం భూసేకరణ చేపట్టా లన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం- తాడిపత్రి హైవే నుంచి యూనివర్సిటీకి రెండు వరసల రహదారి నిర్మాణం చేపట్టేలా చూడాలని, ఈ విషయమై ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలను ఫాలోఅప్ చేయాలన్నారు.

విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసనకు పిలుపునిస్తూ గుంతకల్లు నియోజకవర్గం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాల పంపిణీ చేశారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఎం రైతు సంఘం మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్,సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిపిఐ (ఎంఎల్) నాయకులు రాందాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుమ్మక్కై ప్రజల నెత్తిన కరెంటు భారం మోపుతున్నారని అన్నారు. గతంలో ఎన్నడులేని విధంగా 1400 కోట్లు ప్రజలపై భారం మోపినారని మళ్లీ ఇప్పుడు ప్రతి ఇంటికి షాపుకు స్మార్ట్ మీటర్లు పెట్టి అధిక భారాన్ని మోపాలని చూస్తున్నారని. ఈ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు లొంగి విద్యుత్ సంస్కరణల పేరుతో చార్జీలు పెంచితే జనం తిరగబడ్డారని.ఇప్పుడు ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టబోయే నిరసనకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, కెవిపిఎస్ నాయకులు జగ్గిల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వేణు, కోశాధికారి వినోద్ కుమార్ సిపిఐ నాయకులు మల్లయ్య, నూర్ భాషా, ప్రజానాట్య మండలి పట్టణ కార్య దర్శి పుల్లయ్య, సేక్షావలి, సిపిఎం నాయకులు తిమ్మప్ప, మారుతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా రాజారెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : సి.పి.ఐ అనంత పురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్య లుగా రాజారెడ్డి ఎన్నిక య్యారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో రాజారెడ్డిని ఏకగ్రీవంగా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు.

భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి...

- అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలి
- కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్టుల లెవెల్ క్రాసింగ్ లకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్టుల లెవెల్ క్రాసింగ్‌లకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టుల లెవెల్ క్రాసింగ్‌లకు సంబంధించి సమయపాలన నిర్దేశించుకుని సర్వే, భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, అనంతరం భూమిని అప్పగించాలన్నారు. రైల్వే ప్రాజెక్టులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారని, అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఆయా ప్రాజెక్టుల లెవెల్ క్రాసింగ్ పనులు వేగంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే ప్రాజెక్టుల వద్ద లెవెల్ క్రాసింగ్ లకు మంజూరు వచ్చిన వాటికి సంబంధించి పోల్ షిఫ్టింగ్ పనులు ఎలాంటి ఆలస్యం కాకుండా త్వరగా చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఎదురవు తున్న సమస్యలను పరిష్కరిం చాలన్నారు. జిల్లాలో 17 రకాల రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిపాదనలు రావడం జరిగిందని, అందులో ధర్మవరం-పాకాల సెక్షన్ పరిధిలోని గొల్లపల్లి వద్ద, గుత్తి-ధర్మవరం సెక్షన్ పరిధిలోని ప్రసన్నాయనపల్లి, పామిడి వద్ద రెండు చొప్పున, సోమనదొడ్డి, తాటిచెర్ల, గార్లదిన్నె, కందకూరు, గజరాం పల్లి, రామురాజులపల్లి, కల్లూరు- గుంతకల్ సెక్షన్ పరిధిలోని గుంతకల్ వద్ద, రేణిగుంట-గుత్తి సెక్షన్ పరిధిలోని గన్నేవారిపల్లి, రాయల చెరువు వద్ద రెండు, గుత్తి వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం, రేణి గుంట-గుత్తి సెక్షన్ పరిధిలోని తాడిపత్రి ఆటోనగర్ వద్ద రైలు అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. రైల్వే ప్రాజెక్టుల లెవెల్ క్రాసింగ్‌లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చిన ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. సమావేశంలో అనంతపురం, గుంత కల్లు ఆర్డీవోలు మధుసూదన్, రవీంద్ర, రైల్వే శాఖ డిఈ రమణరావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఆర్అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఈ కరుణాకర్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ బాలాజీ, డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు మాటున ఓట్ల తొలగింపు కుట్ర..

- టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి- మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-ఆత్మకూరు: టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేసి రాష్ట్రంలో ఒక గందరగోళ పరిస్థితిని సృష్టించారని.. అదే సమయంలో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించే కుట్ర కూడా చేస్తున్నారని, టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్‌ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరిటాల సునీత మాట్లాడుతూ ప్రస్తుతం చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పార్టీ కష్టాలలో ఉందని.. ఇలాంటి పరిస్థితుల్లో మనం పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో చంద్రబాబు అరెస్టుపై నిరసనలు కొనసాగించాలని సూచించారు. మనం ఈ కార్యక్రమాలలో ఉన్న విషయాన్ని వైసిపి నాయకులు అవకాశంగా తీసుకుని..మనం నిరసన కార్యక్రమాలతో బిజీగా ఉన్న సమయంలో వైసీపీ నాయకులు టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై మనం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. మన పార్టీ సానుభూతివరుల ఓట్లు కాపాడుకోవడంతో పాటు.. దొంగ ఓట్లు ఎక్కించే కుట్రలను తిప్పికొట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లు దీనిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా భవిష్యత్తులో చాలా నష్టం జరుగుతుందన్నారు. గతంలో కూడా టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించడమే కాకుండా వైసీపీ దొంగ ఓట్లు ఎక్కించుకొని గెలిచిందని ఈసారి అలాంటి పరిస్థితి లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎన్నికలకు ఎంతో దూరం లేదని పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నిత్యం జనంలో ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, యూత్ మండల అధ్యక్షుడు అంకె ఆనంద్, మహిళ విభాగం పెద్ద లక్ష్మక్క, వై.కొత్తపల్లి ఎస్టీ సెల్ నాయకుడు గుజ్జల వెంకటేష్, బోయ రామాంజనేయులు, బోయ లక్ష్మీనారాయణ, రమేష్, ప్రసాద్, తలారి నిరంజన్ ,సుదర్శన్ రెడ్డి ,సురేందర్ రెడ్డి, రవితేజరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం క్షీణించినందుకు బాధ్యత ఎవరు వహిస్తారు ..

– మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర- ఆత్మకూరు: టిడిపి అధినేత చంద్రబాబుకు జైలులో సరైన భద్రత లేదని ఆయన ఆరోగ్యానికి ఇబ్బందిగా ఉందని మొదటి నుంచి తాము చెప్తున్నామని ఇప్పుడు అదే నిజమైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరులో పంపనూరులో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కిల్ డెవలప్మెంట్ అంశంలో ఎలాంటి అవినీతి లేకపోయినప్పటికీ చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని వివరించారు.చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆయన్ని ప్రజల నుంచి దూరం చేసేందుకు అక్రమంగా జైలుకు పంపాలని ఆరోపించారు. జైలులో ఆయన ఆరోగ్యం దృష్ట్యా కొన్ని సౌకర్యాలు కల్పించాలని మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్నామని.. అయినా ఈ ప్రభుత్వం పెడచెవిన పెడుతూ వచ్చిందన్నారు. చంద్రబాబు క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లతో ఉంటారని ఇప్పుడు అవన్నీ దూరం చేసి ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీయాలని చూసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు అందించాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలు మాని చంద్రబాబును ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పోలీస్‌శాఖకు 55 వాటర్ డిస్పెన్సర్ల వితరణ...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా పోలీసుశాఖకు వితరణగా 55 వాటర్ డిస్పెన్సరీలను తాడిపత్రి అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ వారు శుక్రవారం అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌కి వీటిని తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్)లో భాగంగా అందించారు. ఈ సంస్థ ఇదివరకే దిశ పోలీసు స్టేషన్ పునరుద్ధరణ పనులు, ట్రాఫిక్ బ్యారికేడ్లను సమకూర్చిన విషయం విదితమే. తాజాగా అందజేసిన 55 వాటర్ డిస్పెన్సరీలను ప్రజల ఉపయోగార్థం వీటిని జిల్లాలోని పోలీసు స్టేషన్లలో ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో తాడిపత్రి అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ సిఎస్ఆర్ హెడ్ కె.ఎం.రామ్, సాంబశివారెడ్డి, అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, ఎం.టి.ఓ రమేష్ నాయక్‌లు పాల్గొన్నారు.

పేదలపై విద్యుత్ భారం తగ్గించండి..

విశాలాంధ్ర-యాడికి: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ యాడికి మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం పార్టీ ల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా శుక్రవారం నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ శీతాకాలం వచ్చిన వేసవిని తలపించే విధంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని ప్రతినెలా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్నాయని, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో ఉచితంగా రైతుల పంపు సెంట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తామని చెప్పన్నారని, కానీ రాబోవు రోజుల్లో రైతులపై విద్యుత్ ఛార్జీలు మోపాలని చూస్తున్నాయన్నారు, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ట్రాన్స్కో ఏఈ రాజారాం కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహమ్మద్, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారు రాఘవ చేనేత సహాయ కార్యదర్శి మాయ కుంట్ల మోహన్, శ్రీనివాసులు, బాల నాయుడు, సుంకి రెడ్డి, బాలన్న, శ్రీనివాసులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

సీఎం జగన్ రెడ్డి పర్యటన అడ్డుకుంటాం

▶ జనసేన మహిళ నాయకురాలు శశిరేఖ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రతిపక్ష నేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని విమర్శిస్తూ మహిళలను అవమానించేలా బహిరంగ సభలో మాట్లాడుతున్న జగన్ రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనను కచ్చితంగా అడ్డుకుంటామని జనసేన మహిళ నాయకురాలు శశిరేఖ అన్నారు. సిగ్గుశరం లేకుండా బహిరంగ సభలలో ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ రెడ్డి ప్రతిపక్ష నేత పవన్ కళ్యాణ్ ని ఎదుర్కొనే దమ్ము లేక ఈరోజు ఆయన వ్యక్తిగత జీవితాన్ని విమర్శిస్తున్న నిన్ను ఒక కొజ్జా లాగా భావిస్తున్నాం అని పేర్కొన్నారు. జగన్ రెడ్డి బహిరంగ సభలలో మాట్లాడే ముందు తన సొంత చెల్లెలికి ఎన్ని వివాహాలు జరిగాయి తెలియదా.. కుటుంబం అన్నా.. రాష్ట్ర ప్రజలన్న .. ప్రతిపక్ష నాయకులన్న విలువలేదు నీ రాజకీయ జీవితంలో ఎవరికి విలువనిస్తావు జగన్మోహన్ రెడ్డి..? నీ పిచ్చితనంతో మూరు?త్వంతో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరణ చేసి అభివృద్ధి లేక రాష్ట్రాన్ని మరో 30 సంవత్సరాలు ఎనక్కి నెట్టేసిన నీకు పవన్ కళ్యాణ్ కాలు గోటు కూడా సరిపోవు అన్నారు. నోరు జాగ్రత్త.. నోటికి వచ్చినట్లు మాట్లాడితే తాటతీస్తామని హెచ్చరించారు.

చంద్రబాబు విడుదల కావాలని శ్రీవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -శింగనమల : గుమ్మేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల కావాలని తిరుపతి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వెంటనే జైలు నుండి విడుదల కావాలని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వారం రోజులపాటు స్వామి వారి సేవాలో పాల్గొన్నామని చెప్పారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 14, అక్టోబర్ 2023

బాల్య వివాహాలు అరికడదాం...

ఆడబిడ్డలను కాపాడుదాం.. ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్

విశాలాంధ్ర-రొళ్ళ: మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన తహసీల్దార్ హసీనా సుల్తాన హాజరై ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు రాష్ట్రంలో ఎక్కువ అవుతున్నాయని, బాలలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందనన్నారు. చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగానూ తీవ్రమైన ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లీబిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహాలు చేయడం ఉత్తమం అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నక్క, పాఠశాల హెచ్ఎం పభాకర్, వెలుగు సి.సిరంగనాథ్, ఆపద మిత్ర వాలంటీర్ పరమేష్, మహిళా పోలీస్ అరుణ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు తరలివచ్చిన యువత

విశాలాంధ్ర-కదిరి: స్.టి.ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు నిరుద్యోగ యువత తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ముఖ్య మంత్రి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా దాదాపు 4 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారన్నారు. యువత ప్రతిభ కనబరిచి అవకాశాలు పొందాలని తెలియజేశారు.

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - అగళి : ఎచ్డి హళ్ళి పంచాయతీ ఎచ్డి హళ్ళితాండలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కరపత్రాలను టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు బాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారని.. ఎవరు అధైర్య పడొద్దని తెలిపారు. శివకుమార్, ఫైనాన్స్ శివన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్ మడకశిరఎస్సీ సెల్ జై కుమార్ , డాక్టర్ సెల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

భూ పంపిణీ నవరత్నాలలో చేర్చాలి

రాష్ట్ర భూ సదస్సు తీర్మానం...
సిపిఎం పార్టీకి సిపిఐ సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో రాష్ట్ర భూ సదస్సు తీర్మానం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు భూ పంపిణీని నవరత్నాలలో చేర్చి దశరత్నాలకు అమలు చేయాలని, ప్రతి కుటుం బానికి రెండు ఎకరాల సాగు భూమిని పంపిణీ చేయా లని, అలాగే నివాస స్థలం కూడా మంజూరు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల ఉద్దేశించి ప్రసంగిం చారు. ఆయన భూ పంపిణీ దశరత్నాలుగా చేయడం ప్రభుత్వ బంజర భూములు మిగులు భూములు పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ అసైన్డ్ చట్ట సవరణ రద్దు చేయాలి, అన్యాక్రాంతమైన భూములను తిరిగి పేదలకు ఇవ్వాలి, కొనే రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, బలవంతపు భూసేక రణ ఆపాలి, భూములు సేకరిస్తున్న చోట 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి, భూ సీలింగ్ చట్ట ప్రకారం నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాలలో కేటగిరీని మార్చి మిగులు భూములను పేదలకు పంచాలి, పేదల చేతుల్లో ఉన్న స్థలాలకు గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి. ఇల్లు నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలి, భూములకై పోరాడు తున్న పేదలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉభయ రాష్ట్రాలలో పేదలకు భూ పంపిణీ వ్యవస్థ అనేది చాలా ఇబ్బంది కరంగా రాష్ట్ర ప్రభు త్వాలు మారుస్తున్నాయని, పరిశ్ర మలు నెలకొల్పడానికి పేదల భూములను లాక్కుంటు న్నారని, పేదల బతకడానికి రెండెకరాల భూమి ఇవ్వడానికి సవాలక్ష గొర్రెలు పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ పేదల కోసం భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజలు పోరాడుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని, పేద ప్రజలు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడానికి టిడిపి నాయకులేకమైన రూల్స్ ఉన్నాయంటున్నారు. వాటిని సవరించి సాగు భూమి ఇంటి స్థలం ఇండ్లు నిర్మించు కోవడానికి అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఉచితంగా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా లో అనేక ఎకరాలు బంజారా భూమి మిగులు భూమి ఉందని, అధికారులు వాటిని గుర్తించడంలో విఫలమవుతున్నారని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం సిపిఎం, సిపిఐ ఎంతగానో కష్టపడి బాసటగా నిలుస్తున్నదని తెలిపారు. పెనుకొండ, చిలమత్తూరు, కోగిర తదితర గ్రామాలలో తక్షణమే కోనే రంగారావు సిఫార్సు మేరకు భూ పంపిణీ జరగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాం భూపాల్, సుబ్బారావు, రాణి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సోమందేపల్లి మండల కార్యదర్శి బాలస్వామి, నరసింహ, వెంకటరాముడు, కిష్టప్ప మరియు సిపిఎం పెద్దన్న, రమేష్, గంగాధర్, వెంకటరాముడు పాల్గొన్నారు.

అనాథాశ్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుక్రవారం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కో కన్వీనర్లు టింకర్ సేక్షావలి, వాల్మీకి దిలీప్, చెన్నారెడ్డి, నాగార్జున, షేక్‌దాదు, కృష్ణారెడ్డి, మురళీమోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గొట్లూరూ వృద్ధుల అనాథాశ్రమంలో 28వ వార్డు ఇంచార్జ్ సరితల భాష అనాథ వృద్ధులకు బట్టలు, దుప్పట్లు, అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ పేరిటన ప్రజల సమస్యలను అడిగి పరిష్కరించే దిశలో ఎంతో అభివృద్ధిని సాధించారని తెలిపారు. ఆశ్రమానికి రూ.5 వేల విరాళం అందించారు. ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర సరితల భాషకు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీయాలని కుట్ర

విశాలాంధ్ర-ధర్మవరం: చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీయాలన్నదే జగన్ ముఖ్య లక్ష్యమని, చంద్రబాబు నాయుడ మళ్లీ ప్రజల్లోకి వస్తే వైసిపి దారుణ ఓటమి తప్పదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ 73 ఏళ్ల వయసులో అనారోగ్యంతో చంద్రబాబు బాధపడుతుంటే హేళన చేయడం సరికాదన్నారు. వైసీపీ నాయకులు సంస్కారహీనంగా వ్యవహరించడం మానుకోవాలన్నారు. చంద్రబాబుకు వయసు రీత్యా, ఆరోగ్యరీత్యా, చర్మ సంబంధ రీత్యా తీసుకోవల్సిన జాగ్రత్తలు, సదుపాయాలు ఉద్దేశపూర్వకంగా జైలులో అందనివ్వడం లేదని ఆరోపించారు. అధిక ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ శాతం వంటి వాటితో డీహైడ్రేషన్‌కు గురై 5 కేజీల బరువు తగ్గారని మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీలకు ప్రమాదకమని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. జైలులో నాసిరకం నీటి కూలర్ పెట్టి, దోమల నుండి రక్షణ లేకుండా చేసి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే జగన్ ఎలాంటి మూల్యం చెల్లించుకుంటారో ఊహించలేమన్నారు. తక్షణమే చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమతం కాటమయ్య, నాగూర్ హుస్సేన్, ఫణికుమార్ కేశగాల శ్రీనివాసులు, చింతలపల్లి మహేష్ చౌదరి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు అంబటి సనత్, మారుతి స్వామి పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: నాగులూరు వద్దగల రూపారాజా పీసిఎంఆర్ పాఠశాలలో శుక్రవారం దసరా ఉత్సవాలను విద్యార్థుల నడుమ, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు, సీత, పార్వతీదేవి, సరస్వతి, లక్ష్మీదేవి వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ విజయదశమి చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను విజయదశమిగా పిలుస్తారని తెలిపారు. శక్తి ఆనందం చైతన్యం మూర్తిభవించిన పార్వతీమాతను విద్యా ఆరోగ్యం శుభప్రదమైన ఫలితాలు అందించమని ప్రార్థించగలిగే రాత్రులే నవరాత్రులని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రూపా రాజా, కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

తరలివచ్చిన అభిమానులు, నాయకులు

విశాలాంధ్ర- ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం పట్టణంలోని వారి స్వగృహంలో, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మండల ఇంచార్జిలు, పట్టణ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూల బొకేలతో, పూల మాలలతో, చెట్ల పంపిణీలతో జన్మదిన వేడుకలు హోరెత్తించాయి. నియోజకవర్గంలోని అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున హాజరై, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కూడా వచ్చిన వారందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించి, తనదైన శైలిలో అందరితో ఫొటోలు దిగి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెండు రకాల భోజనాన్ని ఏర్పాటుచేశారు. మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, భర్త కాచర్ల అంజి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వేముల జయరామిరెడ్డి, శంషా బేగం, పార్టీ రాష్ట్ర ప్రతినిధి గుర్రపు శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, పట్టణంలోని 40 మంది వార్డు కౌన్సిలర్లు, వాడు ఇన్చార్జులు, విద్యార్థి సంఘం నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు హాజరై వారి ఎదుట కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఫేస్ మాస్క్‌తో అరుదైన రీతిలో వచ్చి ఎమ్మెల్యేకు తమదైన స్టైల్‌లో పుట్టినరోజు శుభాకాంక్షలు అభిమానులు తెలియజేశారు. ఎంపీపీ రావులచెరువు ప్రతాపరెడ్డి సోషల్ మీడియా నాయకుడు చెరువు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆపిల్ కాయలతో తయారుచేసిన గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యేలను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు పోలీసులు కూడా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు కూడలిలో కేతిరెడ్డి అభిమానులు తమదైన శైలిలో ఆకర్షించే విధంగా ఫ్లెక్సీలను తయారు చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేలాదిమంది ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వపరంగా పార్టీ ప్రతినిధులు ద్వారా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు అందరిని ఘనంగా ఆహ్వానించడం అందరిని ఎంతగానో సంతృప్తిని ఇచ్చింది. నియోజకవర్గంలోని వివిధ విభాగాల అధికారులు, పోలీసులు, రెవెన్యూ, విద్యా, వైద్య అధికారులు సిబ్బంది తమకు అనుకూలమైన సమయంలో ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌కు సన్మానం

విశాలాంధ్ర-ఎన్‌పీ కుంట: బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన బాబ్జాన్‌ను శుక్రవారం మండలంలోని మైనార్టీ సోదరులు ఘనంగా సన్మానించారు. బాబ్జాన్ కులమతాలకు అతీతంగా సేవ చేస్తున్నారని, అదేవిధంగా ఎదుటివారి బాధను అర్థం చేసుకొని వివిధ సేవా కార్యక్ర మాలలో పాల్గొంటున్నారు. కుల మతాలకు అతీతంగా తన వంతు సహాయంగా వివిధ కార్యక్రమాల చేపట్టడంతో రాష్ట్ర బిజెపి ఆయన సేవలను గుర్తించింది. ఒక సాధారణ గుజిరి వ్యాపారం చేసుకుంటూ తన సొంత నిధులతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం,భారతీయ జనతా పార్టీ ఆశయాలను విశ్వాసం ఉంచి పార్టీ పెద్దలకు మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా నాకు శక్తి ఉన్నంతవరకు బీజేపీకి సేవ చేసే అదృష్టం నాకు ఇచ్చినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో ఎస్.చాను త్రిబుల్ ఎక్స్ ఛాను, సలీం, రాజు, శ్రీనివాసులు, ఏలేటి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన పులమతి విద్యార్థి

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది 10వ తరగతి చదివిన మాస్టర్ రహీమ్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇన్‌స్పైయిర్ మానక్' ప్రాజెక్ట్ ప్రదర్శనలో ప్రతిభ చాటినట్టు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్ రామాంజినేయులు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి 430 ప్రదర్శనలు ఏర్పాటుకాగా మన రాష్ట్రం నుండి 4 ప్రాజెక్టు ఎంపిక అయ్యిందని చెప్పారు. అందులో పులమతి పాఠశాల ప్రాజెక్ట్ (అనిమల్ రిపెల్లంట్) జాతీయ స్థాయిలో ఎంపిక కాబడిందని తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రి జితేందర్ సింగ్ ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపిక అందు కున్నారు. ఈ నమూనాకు పాఠశాలలోని సైన్సు ఉపాధ్యా యుడు ఎస్.గిరిధర్ ప్రసాద్ గైడ్ టీచర్‌గా వ్యవహరించారన్నారు. అయితే ప్రతిభ చాటిన రహీమ్. ఉపాధ్యాయుడుని శుక్రవారం గ్రామ సర్పంచ్ అశ్వత్తనారాయణతో పాటు పాఠశాల కమిటి చైర్మన్ మంజునాథ్ గ్రామపెద్దలు జెకే ప్రభాకర్, ఉపాధ్యాయులు సన్మానించారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాగా మారిందని, అన్ని రకాల జబ్బులకు పరిష్కార మార్గం చూపడం శుభదాయకమని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మూడవ దశలో శుక్రవారం సాయినగర్‌లోని ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో కమిషనర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ. సెల్వియా సాల్మాన్, జిల్లా డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ బండి శేషన్న మాట్లా డుతూ 1941 మందికి వివిధ రోగాలకు వైద్య చికిత్సలతో పాటు, 162 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణులు సుబ్రహ్మణ్యం, జయలక్ష్మితో పాటు, డాక్టర్ శ్వేత, డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ గౌతమి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ చంద్రిక, డాక్టర్ శ్రావణి, ఆప్తాలిమిక్ వైద్యులు ఉరుకుందప్పలు రోగులకు వైద్య చికిత్సలను అందించారని తెలిపారు. 80 మందికి కంటి చికిత్సలు అందించగా అందులో 60 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఐసిడిఎస్ ద్వారా చిరుధాన్యాలు, తక్కువ రేటుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహార పదార్థాల ప్రదర్శన కూడా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుబ్బిరెడ్డి, కౌన్సిలర్ షకీలా, ఎస్పీ బాషా, తీర్ధాల రమణ, సుభాన్ భాష, కుమార్ స్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మణిమాల, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య..

విశాలాంధ్ర-అమడగూరు: సీతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాత వట్ల మనోహర్ రెడ్డి(35) శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీప ప్రాంతంలో కర్ణాటక మద్యంలో పురుగుల మందును కలుపుకొని తాగి విగతజీవిగా పడి పోయాడు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కొనఊపిరితో ఉన్న వ్యక్తిని యువకుల సహాయంతో చేతులపై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు అప్పటికే మరణించాడని నిర్ధారించారు. తల్లి భయమ్మ, భార్య, బిడ్డ, బంధువులు శోకసంద్రంలో మునిగి పోయారు. కేసు దర్యాప్తు చేవడతామని ఎస్.ఐ. తెలిపారు.

రాష్ట్రంలో రాక్షస పాలన ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోందని టిడిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం పట్టణంలో భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాల పంపిణీ చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం నిత్యం పరితపించే ప్రజా నాయకుడు చంద్రబాబుపై రాజకీయ కక్షతో అక్రమ కేసు పెట్టారన్నారు. చంద్రబాబుని ఒక్కరోజైనా జైల్లో పెట్టాలనేది ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. నాయకులు రామాంజనేయులు, సామ కోటి ఆదినారాయణ, దయ్యాల ఉమాపతి, శ్రీరాములు, రాజవ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సానేవారి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా, వైసీపీ నాయకుడు శ్రీనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ పిల్లలకు ప్లేట్స్ పంపిణీ చేసి, స్వీట్స్ పంచి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ, అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నాడని కొనియాడారు.

19న విగ్రహావిష్కరణకు మాకు సంబంధం లేదు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల శ్రీ మహా భక్త కనకదాసు సేవా సమితి సంఘం పేరుతో మండల కమిటీ ఏర్పాటు చేశామని నూతన మండలాధ్యక్షులు గిరి ప్రసాద్ తెలిపారు. కురువ సోదర సోదరీమణులంతా కలసికట్టుగా పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం దారిలో కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించామని, విగ్రహ విష్కరణ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న తరుణంలో మరోచోట 19న కురువ సంఘం పేరుపై విగ్రహ ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు మండల కమిటీ దృష్టికి వచ్చిందని, మాకెలాంటి సంబంధంలేని అన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ జెడ్పీ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలో ఉమ్మడి అనంతపురం స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్విమ్మింగ్ పోటీల్లో గుడిబండ విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో పిఆర్ చరిత, అండర్ 17 బాలికల విభాగంలో ఆర్ దీపిక, అండర్ 14 బాలుర విభాగంలో ఆర్ గురుచరణ్, అండర్ 17 బాలుర విభాగంలో డి.చేతన్ ఎంపిక అయ్యారు. వీరిని తీర్చిదిద్దిన పిడి సాయికృష్ణ పియిటి అజారుద్దీన్‌లను తల్లిదండ్రులు అభినందించారు.

వనరుల కేంద్రానికి కుర్చీల వితరణ

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రానికి ఎన్ ఆర్ఐ అచ్చి రెడ్డి గారి నాగిరెడ్డి శుక్రవారం రూ.40 వేల విలువచేసే కుర్చీలను అందించారని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. శుక్రవారం పీ కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్యోతి చేతుల మీదుగా కుర్చీలను ఇచ్చారు. నంబులపూలకుంట వాసి అయిన ఎన్ ఆర్ఐ అచ్చిరెడ్డి గారి నాగిరెడ్డి మండల కేంద్రంలోని ఇప్పటికే ఉన్నత పాఠశాలకు, కస్తూర్బా గురుకుల పాఠశాలకు విరాళాలు అందించడం జరిగిందని తెలిపారు.

రెండోసారి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్‌గా చంద్రశేఖర్ ...

విశాలాంధ్ర -అగళి: బీజేపీ కిసాన్ మోర్చా నూతన రాష్ట్ర కమిటీలో జిల్లా మడకశిర అసెంబ్లీకి చెందిన ఎస్ చంద్రశేఖర్‌ను రెండోసారి జోనల్ ఇంచార్జిగా నియమిస్తూ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి శుక్రవారం విజయవాడ లోని పార్టీ కార్యాలయంలో బాధ్యతలు అందుకొన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మండల స్థాయి నుండి అసెంబ్లీ జిల్లా స్థాయి వరకు పార్టీలో వివిధ బాధ్యతలో పనిచేసిన తనకు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్‌గా కమిటీలో మరొకమారు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి, రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ విష్ణువర్ధన్ రెడ్డికి కిసాన్ మోర్చా పూర్వ రాష్ట్ర అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్‌కి ధన్యవాదాలు తెలిపారు.

16 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెక్ : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెక్ జరుగుతుందని, ఈ కార్యక్రమం 20 రోజులు ఉంటుందని కలెక్టర్ పి.అరుణబాబు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్య క్రమం అమలపై ఆయా నియోజక వర్గాల ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంచార్జి జేసీ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ఎన్నికల డిప్యూటీ తాహసిల్దార్లకు పంచాయతీ సెక్రటరీలకు కంప్యూటర్ ఆపరేటర్లకు ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఈనెల 16 నుండి ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ చేస్తామని, వారందరికీ విధులు కేటాయించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డీఆర్ఓకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు 24 టేబుల్ ఏర్పాటు చేస్తామని, టేబుల్‌లలో డీటీ, పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ ఉండాలన్నారు.

బీజేపీ పట్టణ మహిళ మోర్చా అధ్యక్షురాలు మృతి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం బిజెపి మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు శకుంతలమ్మ శుక్రవారం శివైక్యం చెందారు. బిజెపి పెద్దలు మాట్లాడుతూ, తాను చనిపోయిన కూడా తన కళ్ళు నలుగురికి ఉపయోగపడాలని నేత్రదానం చేసిన గొప్ప ప్రజా నాయకురాలు శకుంతలమ్మ అని, శకుంతలమ్మ 25 సంవత్సరాలుగా ప్రజల కోసం ఎన్నో పోరాటాలు ఉద్య మాలు, మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినారని, మన మధ్య లేరని ఊహించడానికి బాధాకరంగా ఉందన్నారు.

కళ్లద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడిబండ: దేవరహట్టి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి ఎంపిడివో రామారావు, తహశీల్దర్ నాగభూషణ్, ఎంపీపీ రాధమ్మ, ప్రారంభించారు. ముఖ్య అతిది ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని. ఆ తర్వాత వైద్య శిబిరాల్లో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాల పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతులుగా చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు.

బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-ధర్మవరం: ముదిగుబ్బకు చెందిన దర్శన్‌రెడ్డి అనే బాలుడు తప్పిపోగా జిఆర్పి ఎస్ఐ గోపి కుమార్ తల్లిదండ్రులకు అప్పగించిన వైనం శుక్రవారం చోటుచేసుకుంది. దర్శన్ రెడ్డి గురువారం తన తండ్రి శ్రీనివాస రెడ్డి వద్ద పాఠశాలకు ఫీజు కట్టాలని చెప్పి 1000 రూపాయలు తీసుకొని, పాఠశాలకు వెళ్లకుండా బస్సు ఎక్కి, అనంతపురం వెళ్లి తిరిగి అక్కడి నుండి పుట్టపర్తి బస్సులో ధర్మవరంకు వచ్చి, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతికి వెళ్లి, మళ్లీ తిరుపతి నుండి కదిరి దేవరపల్లి రైలు నందు ధర్మవరం వచ్చి, ప్లాట్‌ఫాం 4లో అనుమానాస్పదంగా కూర్చున్నాడు. జిఆర్పి ఎస్ఐ. గోపి కుమార్, హెడ్ కానిస్టేబుల్ షణ్ముఖనందా రెడ్డి గమనించి ఆ బాలుని విచారించగా, స్కూలుకు వెళ్లడం ఇష్టం లేక ఇంటి నుండి వచ్చాడని తెలపడంతో తల్లిదండ్రులను పిలిపించి అప్పగించారు.

మరింత సేవలందించాలి..



విశాలాంధ్ర-ధర్మవరం: రైల్వే ప్రయాణికులకు మరింత సేవలను అందించి, రైల్వే శాఖకు మంచి గుర్తింపు వచ్చేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆర్పీఎఫ్ రైల్వే సౌత్ సెంట్రల్ ఐజి.. అరోమాసింగ్ ఠాకూర్ తెలిపారు. శుక్రవారం తమ పర్యటనలో భాగంగా ఉదయం ధర్మవరం ఆర్పి ఎఫ్ కార్యాలయంలో రికార్డులు, ఆర్పీఎఫ్ ఆవరణలో గల తోటను పరిశీ లించి, కూరగాయలు, పూల మొక్కల పెంపకం పట్ల వారు ఆకర్షితులై, అధికారులను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఐజి చేతుల మీదుగా మామిడి మొక్క నాటించారు. రైల్వే శాఖ ఆస్తులను పరిరక్షించడం లోనూ, ప్రయాణికులకు భద్రత కల్పించడంలోనూ నిర్లక్ష్యం ఉండరాదని తెలిపారు. కార్యక్రమంలో గుంతకల్ ఆర్పీఎఫ్ డీఎస్పీ మురళీకృష్ణ, విశ్వనాథ్ మిశ్రా, ఎస్సై. రోహిత్ గౌడ్, ధర్మవరం ఆర్‌పీఎఫ్ సిఐ. బోయ కుమార్, ధర్మవరం జిఆర్పి. సీఐ. నాగరాజు, ఎస్సై. గోపి కుమార్ పాల్గొన్నారు.